క్లుప్తంగా

రేపటి నుంచి జాతీయ సదస్సు



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలోని పొలిటికల్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో ఈనెల 21, 22వ తేదీల్లో నిర్వహించనున్న జాతీయ సదస్సును విజయవంతం చేయాలని విభాగం అధిపతి డాక్టర్ సంకినేని వెంకటయ్య కోరారు. కేయూలో విభాగంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో సంకీర్ణ ప్రభుత్వాలు - ప్రాధాన్యత అనే అంశంపై సెనెట్ హాల్‌లో జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో బీటీఎస్ డాక్టర్ గడ్డం కృష్ణ, అధ్యాపకులు సత్యనారాయణ, డాక్టర్ నాగరాజు, స్కాలర్స్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి స్పెల్లింగ్‌బీ పోటీలకు నిత్యశ్రీ ఎంపిక



కాజీపేట రూరల్: రాష్ట్రస్థాయి వోల్క్స్ స్పెల్లింగ్‌బీ పోటీలకు కాజీపేట ఫాతిమానగర్‌లోని బిషప్ బెరెట్టా హైస్కూల్‌లో నాలుగో తరగతి చదువుతున్న రాచర్ల నిత్యశ్రీ ఎంపికైనట్లు స్కూల్ హెడ్‌మాస్టర్ రెవరెండ్ ఫాదర్ డి.జయప్రతాప్‌రెడ్డి బుధవారం తెలిపారు. వీకే ఎడ్యుకేషనల్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీన నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో నిత్యశ్రీ పాల్గొని ప్రతిభ కనబరిచి మూడో ర్యాంకు సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందని వివరించారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థినికి సర్టిఫికెట్, స్పెషల్ మెడల్ అందజేసి హెడ్‌మాస్టర్‌తోపాటు ఉపాధ్యాయులు సబ, స్రవంతి, రాజు తదితరులు అభినందించారు.

ఒత్తిడిని జయించాలి



కాజీపేట అర్బన్: పదో తరగతి విద్యార్థులు పరీక్షలంటే భయాన్ని మానసిక ఒత్తిడిని జయించి పరీక్షల్లో విజయం సాధించాలని న్యూశాయంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ సరోజ తెలిపారు. న్యూశాయంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ప్రిన్సిపాల్ సరోజ మాట్లాడారు. 10 జీపీఏ రికార్డును తిరిగి రాయాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్ రాజు, మహానందరెడ్డి, రాజేశ్వరి, నర్సింహరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాల అధ్యాపకుడికి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగం



కేయూ క్యాంపస్: హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కెమిస్ట్రీ విభాగం అధ్యాపకుడు మోటి రాజు.. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఈమేరకు ఆయనను కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జ్యోతి, అధ్యాపకులు అభినందించారు.

కిక్ బాక్సింగ్ పోటీలకు ఎస్‌ఆర్ విద్యార్థుల ఎంపిక



హన్మకొండ అర్బన్: ఈనెల 21 నుంచి 25వ తేదీ వరకు ఉత్తర్‌ప్రదేశ్ మీరట్‌లోని సుబార్తి యూనివర్సిటీలో జరగనున్న ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ కిక్ బాక్సింగ్ పోటీలకు పాయింట్ ఫైట్ విభాగంలో హసన్‌పర్తి ఎస్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు క్లైపు సతీష్‌చంద్ర, లోహిత్, మంద సూర్య ప్రకాష్ ఎంపికైనట్లు వరంగల్ జిల్లా కిక్ బాక్సింగ్ సెక్రటరీ, కోచ్ ఇమ్మడి సంజీవ్‌కుమార్ తెలిపారు. ఈమేరకు వారిని కళాశాల స్టూడెంట్స్ డీన్ వెల్ఫేర్ ఏవీవీ సుధాకర్, ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్‌గౌడ్ అభినందించారు.

గ్రీన్‌ఫీల్డ్ హైవే బాధిత రైతులకు పరిహారం చెల్లించాలి

ఖిలా వరంగల్: గ్రీన్‌ఫీల్డ్ హైవే బాధిత రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్ట పరిహారం చెల్లించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ సభ్యుడు రాచర్ల బాలరాజు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఇటీవల మామునూరు విమానాశ్రయం పునర్నిర్మాణం కోసం 2013 భూ సేకరణ చట్టం ద్వారా భూమి సేకరిస్తామని రైతులకు వరంగల్ ఆర్డీఓ నోటీసులు ఇచ్చారని పేర్కొన్నారు.

పార్కింగ్ @ ప్రభుత్వ కార్యాలయాలు

- కాజీపేట కార్పొరేషన్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో యథేచ్ఛగా ప్రైవేట్ వాహనాల నిలిపివేత



కాజీపేట సర్కిల్ కార్యాలయంలో ఇష్టారాజ్యంగా నిలిపిన ప్రైవేట్ వాహనాలు

కాజీపేట: కాజీపేట పట్టణంలోని కార్పొరేషన్ సర్కిల్ కార్యాలయ ఆవరణం.. ప్రైవేట్ వాహనాలకు పార్కింగ్ అడ్డాగా మారిపోయింది. సర్కిల్ కార్యాలయ ఆవరణలోని ఆయా శాఖల అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రభుత్వ కార్యాలయాలు ప్రైవేట్ వాహనాలకు పార్కింగ్ కేంద్రాలుగా ఉపయోగపడుతున్నాయి. వివిధ అవసరాల నిమిత్తం వచ్చే ప్రజల అవసరాలకు ఉపయోగ పడకుండా ప్రైవేట్ వాహనాలే ఎక్కువగా నిలుపుతుండడం చర్చనీయంశంగా మారింది. కార్పొరేషన్ కార్యాలయాల ఆవరణల్లో ప్రైవేట్ వాహనాల పార్కింగ్ రోజురోజుకు పెరుగుతోంది. ఆయా విభాగాల అధికారుల నిఘా కొరవడడంతో నిత్యం యాభై వరకు ద్విచక్ర వాహనాలు, పదుల సంఖ్యలో కారులను పార్కింగ్ చేస్తున్నారు. పట్టణంలోని పలు ప్రాంతాల నుంచి దూర ప్రాంతాలకు విధి నిర్వహణకు వెళ్లే ఉద్యోగులు తమ వాహనాలను ఇక్కడ పార్క్ చేసి వెళ్తున్నారు. ఇక్కడ వాహనాలకు రక్షణ ఉండడమే కాకుండా పార్కింగ్ ఫీజు తప్పుతుందనే భావనలో వాహనదారులు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. కార్లు, ద్విచక్ర వాహనాలను ఇష్టారాజ్యంగా పార్కింగ్ చేస్తుండడంతో అధికారులు వచ్చేసరికి తమ వాహనాలను నిలిపే స్థలం కనిపించక పోవడంతో చేసేదేమీలేక ఆరు బయట నిలుపుతున్నారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది, వ్యవసాయశాఖ, గ్రంథాలయం, డిస్పెన్సరీ, మీసేవ కార్యాలయాలు ఈ ఆవరణలోనే ఉండడం విశేషం. ఆయా కార్యాలయాలకు వివిధ అవసరాల నిమిత్తం వచ్చిన వాహనాలు, ప్రైవేట్ వాహనాలు ఎవరివో తెలియని పరిస్థితి నెలకొంది. స్థానికంగా ఉండే వ్యాపారులు, దూరప్రాంత ఉద్యోగులు, థియేటర్లకు వచ్చే ప్రేక్షకులు, మద్యపాన ప్రియులకు ఈ కార్యాలయం వాహనాల పార్కింగ్‌గా మారిందనే ఆరోపణలున్నాయి. అధికారులు దృష్టిని సారించి ప్రైవేట్ వాహనాల పార్కింగ్‌ను అదుపు చేసి వివిధ అవసరాల నిమిత్తం కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

'ఆశ'లకు ఫిక్స్‌డ్ వేతనం చెల్లించాలి



హనుమకొండ కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న ఆశ వర్కర్లు



వరంగల్ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఆశ వర్కర్లు

హన్మకొండ అర్బన్: ఆశ కార్యకర్తలకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలని సీఐటీయూ హనుమకొండ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా హనుమకొండ కలెక్టరేట్ ఎదుట బుధవారం ధర్నా చేపట్టారు. కలెక్టర్ కార్యాలయంలో ఈఆర్‌సీ బహిరంగ విచారణ జరుగుతున్న సందర్భంగా గేట్లను నెట్టి లోపలికి వెళ్లేందుకు ఆశ కార్యకర్తలు ప్రయత్నించగా సుబేదారి పోలీసులు అడ్డుకున్నారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య వారి వద్దకు వచ్చి వినతిపత్రం తీసుకొని సమస్యలు పరిష్కరిస్తానని, వేతనాల పెంపు విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి సూచిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాగుల రమేష్, కాసు మాధవి మాట్లాడుతూ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనే ఆశ వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం ప్రకటించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బొట్ల చక్రపాణి, రాజేశ్వరి, శ్రీవాణి, కల్పన, గౌరె పుతిలి, శోభ, రమ, సంధ్య, యాకూబీ, శోభ, పద్మ, జ్యోతి, సూర్య, కళ, రజిత, లీల పాల్గొన్నారు.

వరంగల్ కలెక్టరేట్ ఎదుట..

వరంగల్: ఆశ వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు ప్రకటించే వరకు పోరు ఆగదని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి అన్నారు. ఎన్నికల హామీల ప్రకారం ఆశాల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ అనుబంధ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ సత్యశారదకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు చినగారి రాణి, సుజాత, వజ్ర, సునీత, రత్నకుమారి, మాధవి, పద్మ, మంజుల, రమ, సంధ్య, రమ, రజిత, రేణుక, అరుణ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

- ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి



కుట్టు మిషన్లు అందిస్తున్న ఎమ్మెల్సీ, నాయకులు

హన్మకొండ: మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పోచంపల్లి ఫౌండేషన్, ఏపీఎల్ హెల్త్ కేర్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయంతో పాటు సెంటర్ ఫర్ అర్బన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ నిర్వహణలో మహిళలకు గతంలో ఉచిత శిక్షణ కూడా ఇచ్చారు. హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో బీఆర్‌ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డితో కలిసి 375 మంది మహిళలకు కుట్టు మిషన్లను శ్రీనివాస్ రెడ్డి అందించారు. రానున్న రోజుల్లో మరో 3వేల కుట్టు మిషన్లు అందిస్తామని తెలిపారు.

అమ్మవారిని దర్శించుకున్న టీజీఈఆర్సీ చైర్మన్



హన్మకొండ కల్చరల్: భద్రకాళి దేవాలయాన్ని టీజీఈఆర్సీ చైర్మన్ డాక్టర్ జస్టిస్ దేవరాజు నాగార్జున్, హైకోర్టు రిటైర్డ్ జడ్జి చంద్రయ్య బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి అర్చకులు తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేసి, మహాదాశీర్వచనం అందజేశారు.

కాంగ్రెస్ నాయకుల సంబురాలు



హన్మకొండ చౌరస్తా: సంబురాల్లో నాయకులు



వరంగల్: క్షీరాభిషేకం చేస్తున్న వరంగల్ డీసీసీ అధ్యక్షురాలు స్వర్ణ, ఎమ్మెల్సీ సారయ్య

హన్మకొండ చౌరస్తా: బీసీలకు 42శాతం రిజర్వేషన్లను వర్తింపజేసేందుకు క్యాబినెట్‌లో తీర్మానం చేసి, శాసనసభ, శాసనమండలిలో బిల్లు పాస్ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ నాయకులు బుధవారం హనుమకొండలోని జిల్లా పార్టీ కార్యాలయంలో సంబురాలు చేసుకున్నారు. క్షీరాభిషేకాలు చేసేందుకు నాయకులు పోటీపడ్డారు.

సీఎం, డిప్యూటీ సీఎం ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం

వరంగల్: తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం, అన్ని రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వర్తింపజేసేందుకు రాష్ట్ర కేబినెట్‌లో తీర్మానం చేసి శాసనసభ, శాసన మండలిలో బిల్లు పాస్ చేయించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకే దక్కుతుందని వరంగల్ డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య అన్నారు. వరంగల్ కాశిబుగ్గలోని అంబేడ్కర్ జంక్షన్‌లో సీఎం, డిప్యూటీ సీఎంల ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం నిర్వహించారు.

కడిపికొండలో..

కాజీపేట అర్బన్: సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కడిపికొండలో కాంగ్రెస్ నాయకులు బుధవారం పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బస్కే శ్రీలేఖకృష్ణ, దర్గా పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ గంగుల శ్రీనివాస్‌రెడ్డి, కట్కూరి రమేష్, కర్ర హరీష్‌రెడ్డి, సదానందం పాల్గొన్నారు.

సీపీని కలిసిన టీజీఎస్పీ రిటైర్డ్ అధికారులు



ఖిలా వరంగల్: ఇటీవల బాధ్యతలు చేపట్టిన వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్‌ను టీజీఎస్పీ రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ బాధ్యులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీపీకి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సీపీని కలిసిన వారిలో అధ్యక్షుడు రంగరాజు ప్రకాశ్, చిలుమల్ల సత్తయ్య, జయేందర్ రెడ్డి, గాజుల కుమారస్వామి ఉన్నారు.

దేశంలో పెరుగుతున్న అసమానతలు

- సామాజికవేత్త హరగోపాల్



సదస్సులో మాట్లాడుతున్న హరగోపాల్

కేయూ క్యాంపస్: దేశంలో అసమానతలు పెరిగిపోతున్నాయని, సంపద కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతం అవుతోందని, రాజ్యాంగంలోని ఆదేశాల సూత్రాల అమలుకు పాలకులపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందని సామాజిక వేత్త, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ జి.హరగోపాల్ అన్నారు. కాకతీయ యూనివర్సిటీలోని ఎస్సీ, ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో 75ఏళ్ల రాజ్యాంగం మైలురాయి : సమస్యలు - సవాళ్లు' అనే అంశంపై నిర్వహిస్తున్న జాతీయ సదస్సులో భాగంగా బుధవారం 'లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్ రోల్ ఆఫ్ డైరెక్టివ్ ప్రిన్సిపల్స్ ఆఫ్ స్టేట్ పాలసీ ఇన్ ప్రజెంట్ సినారియో కానిస్టిట్యూషనలిజం' అనే అంశంపై ఆయన ముఖ్యవక్తగా పాల్గొని మాట్లాడారు. ఆర్థిక అసమానతలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ బ్యాంకు నుంచి తీసుకొచ్చిన అప్పులు తీర్చడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. సదస్సుకు సెమినార్ డైరెక్టర్ డాక్టర్ రాజమణి అధ్యక్షత వహించగా ప్రొఫెసర్ ఎర్రగట్టు స్వామి, దూరవిద్య కేంద్రం సైన్స్‌కోర్సుల డైరెక్టర్ డాక్టర్ బి.వెంకటగోపినాథ్, ప్రొఫెసర్ స్వర్ణలత, తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంఘం పోరాట ఫలితమే రిజర్వేషన్ బిల్లు



క్షీరాభిషేకం చేస్తున్న బీసీ సంఘం నాయకులు

హన్మకొండ: బీసీ సంక్షేమ సంఘం పోరాట ఫలితంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణగౌడ్ అన్నారు. హనుమకొండలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు బుధవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బీసీలకు జనాభా ప్రాతిపదికన విద్యా, ఉద్యోగ, రాజకీయ, సామాజిక, వ్యాపార, వాణిజ్య రంగాల్లో సమానమైన వాటా దక్కాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ నేతృత్వంలో కొన్ని దశాబ్దాలుగా దేశవ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా బీసీలంతా ఏకమై ఉద్యమాలు, పోరాటాలు చేసినట్లు గుర్తుచేశారు. కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బోనగాని యాదగిరి గౌడ్, బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, నాయకులు దాడి మల్ల యాదవ్, బచ్చు ఆనందం, కాసగోని అశోక్, మారగోని రవి, ఆరెగంటి నాగరాజు, తమ్మెల శోభారాణి, సులోచన, ప్రమోద, పంజల మధు గౌడ్, మేర్గు శంకర్, సుమన్ రాజు, నగేష్, అజయ్, నితిన్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు పురస్కారాలు



కాజీపేట రూరల్: దర్గా కాజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు 100 హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో నగదు పురస్కారాలు అందజేశారు. పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హెడ్‌మాస్టర్ ఎన్.స్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రీఫైనల్స్‌లో ప్రతిభ చూపి 9.5 పాయింట్లు సాధించిన చరణ్, శుభరాత్రి, సౌమ్యకు నగదు పురస్కారాలు అందించారు. ఫైనల్స్‌లో విద్యార్థులు మంచి మార్కులు సాధించిన వారికి కూడా సహకరిస్తామని నిర్వాహకులు రాధాకృష్ణ, రాజన్, విజయ్, రవిప్రసాద్, రామచంద్రం, రమేష్ తెలిపారు.

విద్యారంగానికి తక్కువ నిధులపై నిరసన



కేయూ మొదటి గేట్ వద్ద బడ్జెట్ ప్రతులను దహనం చేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

విద్యారణ్యపురి: విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయించారని ఆరోపిస్తూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదుట బుధవారం నిరసన తెలిపారు. ఈమేరకు బడ్జెట్ ప్రతులను దహనం చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కనీసం 20 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్, బాధ్యులు గణేష్, రాజేష్, అనిల్, సాయి, వంశీ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ నాయకుల నిరసన

కేయూ క్యాంపస్: బడ్జెట్‌లో విద్యారంగానికి తక్కువగా నిధులు కేటాయించారని ఆరోపిస్తూ ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో కేయూ మొదటి గేట్ వద్ద బుధవారం నిరసన తెలిపారు. ఈమేరకు బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్, జిల్లా అధ్యక్షుడు స్టాలిన్, బాధ్యులు పురుషోత్తం, సాయికుమార్, పరిమళ, జస్వంత్, అజయ్, అఖిల్, కాన్నారావు, మల్లేష్, రాహుల్, రాజ్‌కుమార్, రవళి, రమ్య పాల్గొన్నారు.

కేయూ వద్ద పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో..

విద్యారంగానికి నిధుల కేటాయింపుల్లో అన్యాయం చేశారని నిరసిస్తూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ వద్ద బడ్జెట్ ప్రతులను బుధవారం దహనం చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రంజిత్, కేయూ ప్రధాన కార్యదర్శి పవన్‌కల్యాణ్, బాధ్యులు ముషారఫ్, ఆదిత్య, ఠాగూర్, యుగేందర్, రాజు, బబ్లూ, విద్యార్థులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ఏబీవీపీ ఆందోళన

హన్మకొండ అర్బన్: విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో హనుమకొండ కలెక్టరేట్ ఎదుట బుధవారం ముట్టడి, ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ గేట్లు తోసుకుని లోపలికి వెళ్లేందుకు యత్నించడంతో విద్యార్థి సంఘం నాయకులు, పోలీసుల మధ్య తీవ్ర తోపులాట జరిగింది. అనంతరం వారిని పోలీసులు అరెస్ట్ చేసి సుబేదారి పీఎస్‌కు తరలించారు.

మంద కృష్ణమాదిగ పోరాట ఫలితమే..



స్వీట్లు పంపిణీ చేస్తున్న బార్ అసోసియేషన్ అధ్యక్షులు

వరంగల్ అర్బన్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ మంద కృష్ణమాదిగ పోరాట ఫలితమే అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఏకగ్రీవంగా ఆమోదం అని వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ బిర్రు మహేందర్ మాదిగ అన్నారు. ఈమేరకు బల్దియా ప్రధాన కార్యాలయం ఆవరణలో అంబేడ్కర్ విగ్రహం వద్ద మాదిగ ఉద్యోగుల సమైక్య (ఎంఈఎఫ్) ఆధ్వర్యంలో పల్లె ఉదయ్‌కుమార్ అధ్యక్షతన మంద కృష్ణ చిత్రపటానికి బుధవారం పాలాభిషేకం చేసి, స్వీట్లు పంపిణీ చేశారు.

మంద కృష్ణమాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం

హన్మకొండ: హనుమకొండలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు పాలాభిషేకం చేశారు.

కేయూ లైబ్రరీ ఎదుట..

కేయూ క్యాంపస్: మంద కృష్ణమాదిగ పోరాట ఫలితంగానే ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించిందని కేయూ మాదిగ ఎంప్లాయీస్ అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. ఈమేరకు కాకతీయ యూనివర్సిటీ లైబ్రరీ వద్ద మంద కృష్ణమాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదంపై హర్షం

వరంగల్ లీగల్: ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదించిన సందర్భంగా వరంగల్, హనుమకొండ ఎంఎల్‌ఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సంబురాలు జరుపుకున్నారు. ముఖ్యఅతిథులుగా వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తీగల జీవన్‌గౌడ్, మాతంగి రమేష్‌బాబు హాజరై స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రతినిధులు ముద్దసిర్, లాడే రమేష్, ఎంఎల్‌ఎఫ్ నేత సూర్యారావు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

పార్ట్‌టైం నోటిఫికేషన్ ఇవ్వాలని నిరసన

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో వివిధ విభాగాల్లో వర్క్‌లోడుకు అనుగుణంగా పార్ట్‌టైం అధ్యాపకుల నియామకాలకు నోటిఫికేషన్ ఇవ్వాలని ఆశావహులు డిమాండ్ చేశారు. ఈమేరకు కేయూ లైబ్రరీ వద్ద బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనివర్సిటీలో కేవలం 77మంది రెగ్యులర్ అధ్యాపకులు ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మల్లేష్, డాక్టర్ చందర్‌రావు, డాక్టర్ మోహన్‌రావు, మహ్మద్‌పాషా, డాక్టర్ బానోతు స్వామి, డాక్టర్ సూరాసి కృష్ణ, డాక్టర్ కుమారస్వామి, రాజేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీకి సన్మానం

హన్మకొండ అర్బన్: ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్నికైన టీఎన్జీవోఎస్ హనుమకొండ జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఫోరం నూతన కమిటీని బాధ్యులు, ఫోరం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కిరణ్‌రెడ్డి, సత్యనారాయణ రెడ్డిలను టీఎన్జీవోఎస్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ సన్మానించారు. హనుమకొండ జిల్లా టీఎన్జీవోఎస్ భవన్‌లో బుధవారం నిర్వహించిన మెడికల్, హెల్త్ ఎంప్లాయీస్ ఫోరం హనుమకొండ జిల్లా సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీతో పాటు రాష్ట్ర నాయకులను అభినందించారు. కార్యక్రమంలో టీఎన్జీవోఎస్ జిల్లా గౌరవ అధ్యక్షుడు శ్యాంసుందర్, కార్యదర్శి బైరి సోమయ్య, కోశాధికారి పనికెల రాజేష్, హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ కత్తి రమేష్, ములుగు జిల్లా అధ్యక్షుడు పోలు రాజు, కేంద్ర సంఘం కార్యవర్గ సభ్యులు మొయిజ్, లక్ష్మీప్రసాద్, జిల్లా మెడికల్ ఫోరం బాధ్యులు భగవాన్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, రాజేష్ ఖన్నా, గౌతమ్, రామస్వామి, మహబూబ్, ఫోరం బాధ్యులు పాల్గొన్నారు.

'చలో ఢిల్లీ'ని విజయవంతం చేయండి

విద్యారణ్యపురి: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యావిధానం, అలాగే విద్యా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈనెల 27న నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యూఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి రాజేష్‌నాయక్ పిలుపునిచ్చారు. ఈమేరకు హనుమకొండలోని అంబేడ్కర్ సెంటర్‌లో బుధవారం బ్రోచర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో అరుణ్, మహేష్, రోహిత్, కిరణ్, రమేష్, తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఫొటో జర్నలిస్టులకు సన్మానం

నయీంనగర్: వివిధ దినపత్రికల్లో పనిచేస్తున్న వరంగల్ ఫొటో జర్నలిస్టులు రాష్ట్రానికే ఆదర్శమని టీయూడబ్ల్యూజే (హెచ్ -143) హనుమకొండ జిల్లా శాఖ బాధ్యులు కొనియాడారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతులమీదుగా అవార్డులు అందుకున్న వరంగల్ ఫొటో జర్నలిస్టులు వీరగోని హరీష్, గొట్టె వెంకన్న, దాసరి శ్రీనివాసులు హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో బుధవారం సన్మానించారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (హెచ్ -143) హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మస్కపురి సుధాకర్, కార్యదర్శి అర్షం రాజ్‌కుమార్, ప్రెస్ క్లబ్ కోశాధికారి బొల్ల అమర్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

రామన్నపేట: నగరంలోని మట్టెవాడలోని రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి దేవస్థానంలో ఈనెల 23 నుంచి 28వ తేదీ వరకు జరగనున్న బ్రహ్మోత్సవాలకు సంబంధించిన పోస్టర్ల హైదరాబాద్‌లోని తన నివాసంలో రాష్ట్ర దేవాదాయ, పర్యావరణ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో బ్రహ్మోత్సవ కమిటీ సభ్యులు ఇరుకుల్ల రమేష్, కొత్త వెంకటకృష్ణ, పబ్బ విశ్వప్రసాద్, తోట నవీన్‌కుమార్, బెజుగం రజినీకాంత్, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

నిషేధిత గుట్కా పట్టివేత

రామన్నపేట: మట్టెవాడ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మట్టెవాడ ప్రాంతంలో నివాసముంటున్న కోలారియా పరమేశ్వర్ వద్ద నుంచి రూ.1.60 లక్షల విలువ గల నిషేధిత గుట్కా ప్యాకెట్లను బుధవారం స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

తాజా చేపలనే కొనుగోలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న గణేష్

ఖిలా వరంగల్: రిటైల్ మార్కెట్లో ఆరోగ్యమైన తాజా చేపలనే ప్రజలు కొనుగోలు చేయాలని కృషి విజ్ఞాన కేంద్రం గృహ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ అరుణ జ్యోతి, వ్యవసాయ శాస్త్రవేత్త గణేష్ సూచించారు. ఈమేరకు మామునూరులోని కృషి విజ్ఞాన కేంద్రంలో కోఆర్డినేటర్ డాక్టర్ రాజన్న ఆధ్వర్యంలో జాతీయ మత్స్య అభివృద్ధి మండలి హైదరాబాద్ సౌజన్యంతో చేపల ఉత్పత్తులు, పరిశుభ్రత నిర్వహణపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు టి.భార్గవి, డాక్టర్ సీహెచ్ సౌమ్య, అనుష పటేల్, మత్స్యకార మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

కవిత డిమాండ్‌తోనే రిజర్వేషన్ల పెంపు



వరంగల్: తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ మేరకు రిజర్వేషన్ల పెంపు జరిగిందని తెలంగాణ జాగృతి వరంగల్ జిల్లా అధ్యక్షురాలు నూకల రాణి అన్నారు. ఈమేరకు కాశిబుగ్గలో ఎమ్మెల్సీ కవిత ఫ్లెక్సీకి బుధవారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కూచన రాహుల్, పిండాల సోనుబాబు, సుంకరి భాగ్యలక్ష్మి, విజయలక్ష్మి, కవిత పాల్గొన్నారు.